క్లుప్తంగా

రేపు గురు పౌర్ణమి

కంకిపాడు: గురు పౌర్ణమి పర్వదినాన్ని ఈనెల 10వ తేదీన ప్రొద్దుటూరు శివారు గాయత్రీ విహార్‌లో నిర్వహించనున్నట్లు గాయత్రీ విహార్ భక్త బృందం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానికంగా ఉన్న ధ్యాన యోగ సాయి మందిరంలో ఉదయం నుంచి బాబావారికి భక్తులచే పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, హారతి, ప్రసాద వితరణ ఉంటాయన్నారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

మహానందీశ్వరుడికి ప్రత్యేక పూజలు



పెనమలూరు: యనమలకుదురులో వేంచేసి ఉన్న శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో మంగళవారం శ్రీమహానందీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రదోష కాలంలో మహానందీశ్వరుడికి అభిషేకం చేశారు. అనంతరం విశేష అలంకరణ చేసి అర్చనలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నేడు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

కంకిపాడు: వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం, బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని కంకిపాడులోని శ్రీకృష్ణ కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని నాని, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకుడు జట్టి గురునాథం, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పెడన, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జీలు ఉప్పాల రాము, పేర్ని కిట్టు పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఘనంగా శాకంబరీ ఉత్సవాలు



హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం పెరికీడులోని గంగానమ్మ తల్లి దేవస్థానంలో శాకంబరీ ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. అమ్మవారిని రకరకాల కూరగాయలతో విశేషంగా అలంకరించారు. ఆలయంలో శాకంబరీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారి దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారి పరివార దేవతలు గణపతి, కుమారస్వామి, కాలభైరవస్వామి, పోతురాజు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి, అర్చనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు నందూరి సత్య వెంకటేశ్వరశర్మ, నక్కా బాబు, జెట్టి సీతమ్మ, పుట్టి రాంబాబు, వేణు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక నూజివీడు రోడ్డులోని బాపులపాడు జెడ్పీ హైస్కూల్ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు తోట వెంకట నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు పలికారు. పాఠశాల అభివృద్ధి కమిటీ, తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.భారతీ లక్ష్మీ, ఎస్.లక్ష్మీ నాంచరమ్మ, వి.లక్ష్మీభాయి, జె.ప్రమీలారాణి, జె.ఎం.శ్రీనివాస్, పి. వెంకటేశ్వరరావు, శారద దుర్గేశ్వరి, కృష్ణకుమారిలకు దుశ్శాలువా, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్‌చంద్రబోస్, స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని, పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్మెల్‌మాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ప్రారంభం



పెనమలూరు: కానూరు మౌంట్ కార్మెల్‌మాత పుణ్యక్షేత్రం మహోత్సవం నవదినాల విచారణ గురువు ఫాదర్ సలివేంద్ర శౌరి, ఫాదర్ బొల్లికొండ జయరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. పుణ్యక్షేత్రంలో సోమవారం రాత్రి పతాకావిష్కరణ చేశారు. ఫాదర్లు వివరాలు తెలుపుతూ ఈనెల 15వ తేదీ వరకు ప్రతి రోజూ సాయంత్రం ఆరు నుంచి రాత్రి 10 గంటల వరకు నవదిన ప్రార్థనలు, దివ్యబలి పూజలు నిర్వహిస్తామన్నారు. 16న కార్మెల్ మాత మహోత్సవం సందర్భంగా సాయంత్రం ఆరు నుంచి మహోత్సవ సమిష్టి దివ్య బలిపూజలు వికార్ ప్రవెనిషియల్ ఫాదర్ కెవిన్ ఆంథోని సమర్పిస్తారు. తొమ్మిది రోజులు భక్తులకు ప్రేమ విందును అందిస్తామని తెలిపారు.



ఉయ్యూరు బస్టాండు సెంటరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు



నిడమానూరులో అన్నసంతర్పణ చేస్తున్న పార్టీ శ్రేణులు



తేలప్రోలులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కానూరు వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అపర భగీరథుడు వైఎస్సార్

- ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- మహానేతకు ఘన నివాళులు

కంకిపాడు: అపర భగీరథుడు, మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం పెనమలూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. కంకిపాడు పట్టణంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యాన నిర్వహించిన జయంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీబాబు, పార్టీ మండల అధ్యక్షురాలు మాదు శ్రీహరిరాణితో కలిసి పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. చక్రవర్తి మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. మహానేతను స్ఫూర్తిగా తీసుకుని జగనన్న బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నేత పిడికిటి రామకోటేశ్వరరావు, మండల యువజన అధ్యక్షుడు తాళ్లూరి మరియబాబు, నాయకులు బందెల సుబ్బారావు, కలపాల వజ్రాలు, లంక వెంకయ్య, మాదు రాఘవేంద్రరావు, తొడుసు శ్రీనివాసరావు, కె.జోజ్‌మేరీ, దూరి గాంధీ, చుండూరు మోహన్ రావు, బోరగుడి మహేష్, కరీముల్లా, మల్లు, రెహ్మతుల్లా, జి.పరమేశ్వరరావు పాల్గొన్నారు.

మంతెనలో...

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంతెన గ్రామంలో మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని బోసుబొమ్మ సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర నేత కొండవీటి వెంకట సుబ్బారావు, నాయకులు తిరువీధి సామేలు, వీరంకి రాంబాబు, వడ్లమాటి తిరుపతయ్య, ఉప్పలూరు శ్రీనివాసరావు, తిరువీధి జీవన్‌బాబు, ఆనంద్, లక్కపోగు ప్రవీణ్, మేడంకి బాబీ, రూబెన్, కొండేటి సాంబశివరావు, ప్రత్తిపాటి రాంబాబు, రాజులపాటి శివబ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ప్రొద్దుటూరు గ్రామంలోని ప్రధాన సెంటర్లో జరిగిన జయంతి కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ బాధ్యులు భీమవరపు నాగిరెడ్డి, టొక్కం సతీష్, కోన కిషోర్, నేతలు భీమవరపు రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు గిరిరెడ్డి, భీమవరపు వినోద్‌రెడ్డి మహానేత విగ్రహానికి నివాళులర్పించారు.

జన హృదయ నేత

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు గ్రామాల్లో మంగళవారం జన హృదయ నేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎనికేపాడులో వైఎస్సార్ సీపీ గౌడ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాదు శివరామకృష్ణ స్వగృహం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, నాయకులు కోనేరు సుబ్బారావు, ఎంపీటీసీలు రాచమళ్ల రత్నకుమారి, గంగుల శ్రీను, సుబ్బారావు, శ్రీనివాసరావు, క్రాంతి పాల్గొన్నారు. నిడమానూరులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ శీలం రంగారావు ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు. పార్టీ నాయకులు పరిమి విష్ణు, పరిమి వంశీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే రామవరప్పాడులో గ్రామ కన్వీనర్ సమ్మెట సాంబశివరావు ఆధ్వర్యాన వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెండె సుధాకర్, మాజీ సొసైటీ చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు దూరు రత్నం, సమ్మెట లక్ష్మి, వార్డు సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



నిడమానూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ రూరల్ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ శీలం రంగారావు, పార్టీ నాయకులు

ఉయ్యూరులో..

ఉయ్యూరు: మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉయ్యూరు బస్టాండు సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జంపాన కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, కౌన్సిలర్ గోన మదన్, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్, నాయకులు అబ్దుల్ సద్దాం, బెజవాడ నాగబాబు, కాగిత శివ, కె.వై.కె. రెడ్డి, ఉయ్యూరు సుధాకర్, బాషా, గౌరీనాయుడు పాల్గొన్నారు. అలాగే పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం నివాసంలో జయంతి వేడుకలు జరిగాయి. మండలంలోని చిన ఓగిరాల గ్రామంలో పాలడుగు శివజ్యోతి, ఆకునూరులో రమావత్ శ్రీకాంత్, ముదునూరులో పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి నేతృత్వంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పెద ఓగిరాల, కాటూరు, కలవపాముల, కడవకొల్లు గ్రామాల్లో మహానేతకు నివాళులర్పించారు.

తేలప్రోలులో..

తేలప్రోలు(గన్నవరం): ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో మంగళవారం మహానేత జయంతి నిర్వహించారు. ఉపసర్పంచ్ వింత ఆదినారాయణరెడ్డి(నాని) నేతృత్వంలో పార్టీ నేతలు గ్రామంలోని ఆరు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు మూల్పూరు ప్రభుకాంత్, పార్టీ నేతలు తియ్యగూర రామిరెడ్డి, వింత సాంబిరెడ్డి, విజయరెడ్డి, ఆరుమాళ్ల పెద్ద సుబ్బారెడ్డి, విశ్వనాథపల్లి రవికుమార్, మున్నంగి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి డాక్టర్ వైఎస్సార్

గన్నవరం: సంక్షేమ సారథి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నిడమర్తి రామారావు ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. తొలుత కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పార్టీ నేత చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేసరపల్లిలోని అంబేడ్కర్ నగర్‌లోని వైఎస్సార్ విగ్రహం, బీజేఆర్ నగర్‌లో చిత్రపటం వద్ద వైస్ ఎంపీపీ సాతులూరి శివనాగ రాజకుమారి, పులువురు నేతలు పుష్పాంజలి ఘటించారు. పార్టీ నాయకులు మెండెం రాంబాబు, బొడ్డు ఆంజనేయవరప్రసాద్, కాటూరి కిరణ్, మేడూరి పుష్పానాథం, కొలుసు వెంగళరావు, వేమూరి శ్రీనివాసరావు, కొడాలి అమృతయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక రాయ్‌నగర్‌లో జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి నేతృత్వంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేసిన సేవలను స్మరించుకున్నారు. పార్టీ మహిళా నేతలు వి.పద్మ, సుజాత, ఈద పద్మ, కునపురెడ్డి రజని, మేరి తదితరులు పాల్గొన్నారు.



కేసరపల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న వైస్ ఎంపీపీ

వైఎస్సార్ సేవలు మరువలేనివి

పెనమలూరు: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరవలేనివని తాడిగడప మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వేమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. మహానేత జయంతి సందర్భంగా మంగళవారం కానూరు వృద్ధాశ్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ పాలనలో ప్రజలు భరోసాతో జీవించారని గుర్తుచేశారు. పార్టీ నేతలు పిడికిటి రామకోటేశ్వరరావు, అన్నే శ్రావణ్, మాజీ సర్పంచి గురజారవి, లతీఫ్, శ్రీరాములు, షాబు, సుబ్బరాజు పాల్గొన్నారు.

పెనమలూరులో....

పెనమలూరులో మాజీ సర్పంచి కిలారు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు హైస్కూల్ సెంటర్, సుగలీకాలనీలో మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మండూరు కోటేశ్వరరావు, నేతలు మరీదు విజయ్‌కుమార్, తాళ్లూరా అజయ్, మరీదు గురుప్రసాద్, యాదాసు ఆనంద్, అంద్రాజు శ్రీనివాసరావు, తెన్నేటి ప్రకాష్, కొడాలి శ్రీధర్, పటమట కోటేశ్వరరావు, దేవరపల్లి రవి, చాగంటి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి ఆంజనేయులు, మాణిక్యాలరావు పాల్గొన్నారు. అలాగే పెనమలూరు దళితవాడలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శ్రీరాములు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కోడే పండు తదితరులు మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు కొండిపాముల మాణిక్యాలరావు, ఏలిక జగన్, శీలం జాను, రమేష్, బుజ్జి, మట్టా పెద్దబ్బాయి, సుధీర్, హని, ఫణి పాల్గొన్నారు. గోసాలలో సర్పంచి సంగెపు శ్రీనివాసరావు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పోలవరపు రవి, బి.వెంకట రమణమూర్తి, షేక్ పీర్‌అహ్మద్, కోటేశ్వరరావు మహానేతకు నివాళులర్పించారు.

విజయవాడరూరల్‌లో...

విజయవాడరూరల్: మహానేత జయంతి సందర్భంగా నున్న గ్రామలోని చెరువు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నున్న గ్రామంలో రైతులు భీమవరపు సుబ్బారెడ్డి, పెయ్యల రాజా, భూముల శివారెడ్డిలను వైఎస్సార్ సీపీ నాయకులు సన్మానించారు. మాజీ ఎంపీపీ యర్కారెడ్డి నాగిరెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీలు పోలారెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రత్తిపాటి రవీంద్ర, సొసైటీ మాజీ అధ్యక్షుడు పెత్తందారు సుబ్బారెడ్డి, మాజీ ఉప సర్పంచి భీమవరపు శివరామిరెడ్డి, మాజీ సర్పంచి విజయకుమార్, సాగునీటి సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, పాల సొసైటీ డైరెక్టర్ బొట్ట రామ్మోహనరెడ్డి పాల్గొన్నారు. పి.నైనవరం, పాతపాడు, అంబాపురం గ్రామాల్లో నాయకులు దావు వెంకటేశ్వరరావు, కలపాల అబ్రహాం, నల్లమోతు చంద్రశేఖర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పి.నైనవరం సర్పంచి బట్టా సోమయ్య, మాజీ సర్పంచి దావు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌లో..

హనుమాన్‌జంక్షన్ రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు హనుమాన్‌జంక్షన్‌లో మంగళవారం జరిగాయి. స్థానిక విజయవాడరోడ్డులో జరిగిన వేడుకల్లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దయాల విజయనాయుడు, ఎంపీపీ యర్రగొర్ల నాగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కే గంగాభవాని, కిరణ్‌మూర్తి, దుట్టా రామచంద్రరావు పాల్గొన్నారు. వీరవల్లిలోని ఆర్పీహెచ్ కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు జీ రత్నసుధాకర్, బాబి, థెరిస్సా, ఎంపీటీసీ సభ్యురాలు దూసరి రంగమ్మ నివాళులర్పించారు. కె.సీతారామపురంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు పడకల వీర్రాజు, సర్పంచ్ వెంకట మహలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివయ్య, ఉప సర్పంచ్ బొకినాల బాబు, మాజీ సర్పంచ్ మాయర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కోడూరుపాడులో జరిగిన వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ చందు రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, నాయకులు చందు శ్రీనివాసరావు, చందు శివ, నాగు, థామస్ నివాళులర్పించారు.



పెనమలూరు దళితవాడలో మహానేత విగ్రహానికి నివాళులు



ఎనికేపాడులో కేక్ కట్ చేస్తున్న మాదు శివరామకృష్ణ తదితరులు



ప్రొద్దుటూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెనమలూరులో జయంతి వేడుకలు



కె.సీతారామపురంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



నున్నలో రైతులను సత్కరించిన వైఎస్సార్ సీపీ నేతలు

వరి నాట్లలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పెనమలూరు: వరి నాట్లలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కనకమడల శైలజ సూచించారు. వణుకూరు గ్రామంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నాట్లు వేసే సమయంలో రైతులు దమ్ములో యూరియా, పొటాషియమ్ కలిపి వేయాలన్నారు. కాగా ఈనెల 18వ తేదీన అన్నదాత సుఖీభవ సొమ్ము అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అలాగే 10వ తేదీ నుంచి పంట నమోదు కార్యక్రమం చేపడతామని రైతులకు వివరించారు.

పచ్చిరొట్టతో భూసారం పెంపుదల

కంకిపాడు: పచ్చిరొట్టతో భూసారం పెంపొందుతుందని ఉయ్యూరు చెరకు పరిశోధనాస్థానం శాస్త్రవేత్త డాక్టర్ యు.విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. మండలంలోని గొడవర్రు, మద్దూరు గ్రామాల్లో వ్యవసాయాధికారి వి.ఉషారాణి బాబూరావు పర్యవేక్షణలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్లతో కలిగే ప్రయోజనాలను వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఉషారాణి మాట్లాడుతూ రైతులు అన్నదాత సుఖీభవ జాబితాలో పేర్లు సరిచూసుకోవాలన్నారు. పేర్లు కనిపించకపోతే అర్జీ దాఖలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి ఈ.హరిచంద్, కాసరనేనివారిపాలెం సర్పంచ్ పి.వరప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.



మద్దూరులో జామతోటను సందర్శిస్తున్న శాస్త్రవేత్త విజయభాస్కర్‌రెడ్డి, వ్యవసాయాధికారులు

మానికొండ(గన్నవరం): ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. డీటీసీ కె. జ్యోతిరమణి, మండల వ్యవసాయ అధికారి జీ. రమేష్, డీఆర్‌సీ ఏడీ బీ. పద్మజ, ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన సీతారామప్రసాద్, పలువురు వీఏఏలు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏసుబాబు

గన్నవరం: మాదిగ ఉద్యోగుల సమాఖ్య(ఎంఈఎఫ్) గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడిగా దేవరపల్లి ఏసుబాబు ఎన్నికయ్యారు. స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ పార్కులో మంగళవారం జరిగిన సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన ఉపాధ్యక్షులుగా కె. సతీష్, క్రాబు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులుగా పులపాక ఏసురత్నం, రాబర్ట్ జాన్సన్, కార్యవర్గ సభ్యులుగా కోటేశ్వరరావు, జ్ఞాననందం, న్యాయ సలహా సభ్యులుగా తగరం కిరణ్, ఎస్. రమేష్ ఎన్నికయ్యారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్‌బాబు, జిల్లా నాయకులు యువరాజు, బొకినాల కృష్ణ, రాచపూడి బాలస్వామి, అనిల్‌కుమార్, వెంకయ్య పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఎంబీఏతో ఉపాధి అవకాశాలు

పెనమలూరు: మేనేజ్‌మెంట్ విద్యతో ఉపాధి అవకాశాలు ఉంటాయని పారిశ్రామికవేత్త, ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ సీఈవో దాసరి రామకృష్ణ అన్నారు. కానూరు సిద్ధార్థ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సిద్ధార్థ డీమ్డ్ టుబీ యూనివర్సిటీ ఎంబీఏ రెండవ బ్యాచ్ మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎంబీఏ చదివిన విద్యార్థులు ఉపాధిలో రాణించాలంటే నైపుణ్యం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఏవీ.రత్నప్రసాద్, ప్రొఫెసర్ అనురాధ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీరామ్, డీన్ ఎ.విశలేశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



పెనమలూరు: కానూరులో అన్నేట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం బాలికలకు సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వినాయక్‌నగర్‌లో వాసవి మహిళ మండలి ఆధ్వర్యాన ఉన్న బాలికల హోమ్‌లోని 100 మంది బాలికలకు అన్నే ట్రస్టు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేసింది. అదేవిధంగా సానిటరీ ప్యాడ్స్ కూడా అందజేశారు. కార్యక్రమంలో దాతలు అన్నే తారాకృష్ణ, అన్నే మీరాకృష్ణ, వేమూరి దీప్తివర్ధిని, అన్నే శ్రావణ్‌కుమార్, చాగంటిపాటి అరవింద్, రాజా, వంగర లప్పు పాల్గొన్నారు.

హాస్టల్ నుంచి పరారైన విద్యార్థి



హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రైవేట్ కాలేజీ హాస్టల్‌లో ఉండలేక పరారైన ఇంటర్మీడియట్ విద్యార్థిని వీరవల్లి పోలీసులు గంటల వ్యవధిలో పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్లితే.. ఉంగుటూరు మండలం ఆత్కూరుకు చెందిన పామర్తి వెంకటేశ్వరరావు తన కుమారుడు జస్వంత్‌ను నూజివీడులోని ఓ ప్రైవేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో నెల రోజుల క్రితమే జాయిన్ చేశాడు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఇంటిపై బెంగ పెట్టుకున్న జస్వంత్ సోమవారం సాయంత్రం కాలేజీ బస్సులో ఇంటికి బయలుదేరి మార్గమధ్యంలో బండారుగూడెం వద్ద దిగిపోయాడు. సమయానికి ఇంటికి చేరకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి వెంకటేశ్వరరావు వీరవల్లి పోలీసులకు మంగళవారం ఉదయం ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్ హనుమాన్‌జంక్షన్ ఆర్టీసీ బస్టాండ్‌లో జస్వంత్‌ను పట్టుకున్నారు. విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.